ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్.. ఒకరికి తీవ్ర గాయాలు

కమలాపూర్, డిసెంబర్ 23 : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో సోమవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొనడంతో శనిగరపు పోశెట్టికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పోశెట్టి అతడి భార్య వంగపల్లి గ్రామానికి వచ్చి తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయలు దేరారు. వంగపల్లి క్రాస్ దాటాక పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారిపై ఎదురుగా ట్రాక్టర్ ఢీకొట్టినట్లు చెప్పారు. దీంతో పోశెట్టికి తలకు తీవ్రగాయాలు కాగా, 108వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

PROCLAMATION OF SALE
ORDER 21, RULE 64, 66 OF C.P.C
మహారాజశ్రీ మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి హనుమకొండ గారి న్యాయస్థానం

E.P No 193 of 2018

Bandi Ramesh, S/o. Komurelli, Age: 52 years, Occu: Business, R/o. H.No.18-4-106, Kamunipeta, Kareemabad, Warangal District ...Decree Holder

AND

Kaveti Kedari, S/o. Komuraiah, Age: 61 years, Occu: Business, R/o. H.No.18-4-24, Kareemabad, Warangal District.

Judgment Debtor

సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా పైన తెలిపిన decree holder తనకు రావలసిన డబ్బులు రాబట్టు కోరకై O .S no 469 of 2011 ద్వారా డిక్రీ పొంది ఉన్నాడు. సదరు డిక్రీ అనుసరించి వెల్లింపవలసిన అసలు, మిత్తి మరియు కర్చులు చెల్లింపని కారణంగా E .P 193 of 2018 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టుకొనుటకై కాచేటి కేదారి గారి స్టుడియభవన, యాజమాన్య హక్కు భుక్తులోని దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు కోర్టువారు దిని 22-01-2025, రోజున ఉదయం 10.30 నిమిషాలకు సమయం నిర్ణయించినందున కావున ఆసక్తి కలవారు దిని 22-01-2025, రోజున ఉదయం 10.30 నిమిషాలకు, పై కోర్టు నందు హాజరై బహిరంగ వేలం లో పాల్గొనవచ్చును. 06-08-2018, వరకు డిక్రీ బాపతు అసలు, వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తం బండి రమేష్ గారికి రావాల్సిన అప్పు డబ్బులు రూ 11.54000 /- మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు.

SCHEDULE OF THE PROPERTY :Open land an area measuring to an extent of 1080.00 Square yards 902.88 Sq Mts out of the Survey No. 124/H, of Hasanparthy Village, and Gramapanchyath, Hanumakonad District, within the following boundaries

BOUNDARIES:EAST : Land of T. Muthaiah,WEST : Karimngar Road,NORTH :DRDA Training Centre,SOUTH : 25 feet Wide Road.

JDR ప్రకారం ఆస్తి విలువ: Rs 1,50,00,000/-
సబ్ రిజిస్ట్రార్ ప్రకారంగా ఆస్తి విలువ Rs 1,02,60,000/-

మాదారపు సంపత్ అడ్వకేట్,
ఇ.నెం. 24-3-78/23,
లోటస్ కాలనీ రోడ్ no 3, ప్రకాష్ రెడ్డిపేట్, హనుమకొండ.
సెల్: 9949892460.

ఎంపికైన ఆర్చరీ జట్టుతో కార్యదర్శి వెంకయ్య

ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఆర్చరీ జట్టు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : ఈ నెల 24 నుంచి 27 వరకు భువనేశ్వర్‌లోని కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో జరిగే ఆర్చరీ(పురుషుల, మహిళల) ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి వెంకయ్య తెలిపారు. వీరిలో పురుషుల టీంలో ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కాలేజీ నుంచి ఈ సంపత్, తొర్రూర్ సమతా డిగ్రీ కాలేజీ నుంచి సీహెచ్ త్రిశూల్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఈ ఆనంద్, మహిళా టీంలో తొర్రూరు సమతా డిగ్రీ కాలేజీ నుంచి ఎం స్ఫూర్తి, వరంగల్ సీకేఎం కాలేజీ నుంచి తన్వీర్ కౌసర్, వరంగల్ పద్మావతి డిగ్రీ కాలేజీ నుంచి మన్సురాహసీబా ఉన్నారని, వీరికి మేనేజర్‌గా హనుమకొండ న్యూసైన్సు డిగ్రీ కాలేజీ వ్యాయమ అధ్యాపకుడు రాజేశ్ వ్యవహరిస్తారని తెలిపారు.

తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఎల్కతుర్తి, డిసెంబర్ 23 : తహసీల్దార్‌పై ఇందిరానగర్ గ్రామానికి చెందిన రైతు జల్లి సారయ్య సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. సారయ్యకు ఇదే గ్రామంలో వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమిలో నుంచి సుధాకర్ అనే వైద్యుడు తన పలుకుబడితో బాట చేసుకున్నాడని, ఈ విషయంపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు కలెక్టర్‌కు విన్నవించాడు.

తాటి, ఈత చెట్ల తొలగింపు

ఎల్కతుర్తి, డిసెంబర్ 23 : మండలంలోని బావుపేట గ్రామంలోని ఈత వనంలో కొందరు వ్యక్తులు ఈత, తాటి చెట్లను తొలగించినట్లు గీత కార్మికులు సోమవారం ఎల్కతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గీత కార్మిక సంఘం నాయకులు తెలిపిన ప్రకారం.. గ్రామంలోని సర్వే నంబర్ 55లో 5 ఎకరాల భూమిని ప్రభుత్వం గీత కార్మికులకు కేటాయించింది. ఇందులో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను పెంచుతున్నారు. అయితే ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆదివారం రాత్రి ఎక్స్‌కవేటర్‌తో సుమారు 20 గుంటల భూమిలోని చెట్లను తొలగించి అక్రమంగా మట్టిని తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎల్కతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గీత కార్మికులు బత్తిని రవీందర్, బత్తిని సమ్మయ్య, ఏరుకొండ రాజేందర్, కోల రమేశ్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్‌నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ గోవింద్‌నాయక్, సురేశ్‌నాయక్, మల్లునాయక్, నరసింహనాయక్, కిషన్‌నాయక్, శ్రవణ్, మహేశ్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

పరకాల ఏసీపీ సతీశ్‌బాబు

దామెర, డిసెంబర్ 23 : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని పరకాల ఏసీపీ సతీశ్‌బాబు సూచించారు. సోమవారం దామెర పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. రౌడీషీటర్లు గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, భూ కబ్జాలకు పాల్పడడం, క్రైం విషయాల్లో తలదూర్చడం వంటి పనులను చేపడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ప్రశాంతమైన జీవితం గడుపుతూ సేవా గుణంతో సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికేట్స్ పోయినవి

నేను S.రాధాకృష్ణ నా ఆఫీస్ బచ్చన్నపేటకు వెళ్లేటప్పుడు నా ఒరిజినల్ ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ లు,మెమోస్ (SSC, ఇంటర్, BTech, MBA) మరియు ఇండియన్ పాస్ పోర్ట్ అన్నీ పోయినాయి. ఎవరైనా దాన్ని కనుగొంటే, దయచేసి తెలియచేయగలరు. S.రాధాకృష్ణ,ph: 9989299567

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమస్యలతో వచ్చాం.. పరిష్కరించండి

- గ్రీవెన్స్‌లో బాధితుల వేడుకోలు
- అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ ప్రావీణ్య

విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, డిసెంబర్ 23 : సమస్యలతో వచ్చాం.. పరిష్కారం చూపాలని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో బాధితులు మొరపెట్టుకున్నారు. వారం రోజులుగా సెలువుపై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య సోమవారం విధుల్లో చేరి గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో వినతులు వెల్లువలా వచ్చాయి. మొత్తం 175 దరఖాస్తులు బాధితులు అందజేశారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ పరమైన, డబుల్ బెడ్ రూం ఇళ్లు, జీడబ్ల్యూఎంసీ సమస్యలపై ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. బాధితులు చెప్పిన సమస్యలను విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉప సంహరించుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడం నాగార్జున కలెక్టర్‌కు విన్నవించారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎంలు అర్జీ ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, సీపీవో సత్యనారాయణరెడ్డి, హనుమకొండ ఆర్డీవో రమేశ్ రాథోడ్ పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల స్టాల్ సందర్శన..

కలెక్టరేట్‌లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యూట్, క్లాత్ బ్యాగుల స్టాల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసిన బ్యాగుల తయారీ విధానం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాగుల అమ్మకం అనుకున్న దానికంటే ఎక్కువగా జరిగిందని కలెక్టర్‌కు మెప్మా ఉద్యోగులు వివరించారు. మహిళా సంఘాలు తయారు చేస్తున్న అన్ని రకాల వస్తువులతో స్టాల్స్ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మెప్మా పీడీ, డీఎంసీ రజితారాణి పాల్గొన్నారు.

బ్యాటరీ సైకిల్ ఇప్పించండి..
- ఎస్‌కే హైదర్, దర్గా కాజీపేట

పట్టుకతోనే దివ్యాంగుడిని. నాకు చెవులు సైతం సక్రమంగా వినపడవు. నాకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. తల్లిదండ్రులు కూడా లేరు. ప్రస్తుతం నేను దర్గా కాజీపేటలోని అక్క వద్ద ఉంటున్నాను. నేను బయటికి వెళ్లడం సైతం ఇబ్బందిగా ఉంది. ఒకరి సహాయం లేకపోతే నడువలేక పోతున్నాను. ఎంజీఎం దవాఖాన డాక్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్ ఉంది. అయితే కేవలం 77 శాతం మాత్రమే వైకల్యం ఉందని ధ్రువీకరణ పత్రం అందించారు. వంద శాతం ఉంటేనే బ్యాటరీ సైకిల్‌కు అర్హుడివని దివ్యాంగుల శాఖ అధికారులు అంటున్నారు. నా పరిస్థితిని మరొకసారి పరిశీలించి వందశాతం వికలాంగ ధ్రువీకరణ పత్రం జారీ చేసి బ్యాటరీ సైకిల్ ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నాడు.

తెలంగాణ రీవి పీవీ

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, డిసెంబర్ 23 : తెలంగాణ రీవి మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. పీవీ 20వ వర్ధంతి సందర్భంగా సోమవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దాస్యం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ నర్సింహారావు అని కొనియాడారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు అని కీర్తించారు. ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. రాజకీయ సంక్షోభ సమయంలోనూ సమర్థవంత పాలన అందించిన పరిపాలనాదక్షుడు అన్నారు. పీవీ నర్సింహారావుకు బీఆర్ఎస్ సముచిత గౌరవం అందించిందన్నారు. పీవీ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాని తెలిపారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాయకులు నయీముద్దీన్, రవీందర్‌రావు, జాన కీరాములు, పెరుకారి శ్రీధర్‌రావు, వెంకన్న, రాకేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

'ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ'

హనుమకొండ చౌరస్తా : ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావు అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ పీవీ నాలెడ్జ్ సెంటర్‌లో పీవీ 20వ వర్ధంతి నిర్వహించారు. పీవీ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వెంకటేశ్, నరేశ్, శ్రీకాంత్, రణధీర్, రాజు, సంపత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో..

గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో పీవీ వర్ధంతి నిర్వహించారు. పీవీ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వెంకటేశ్, నరేశ్, శ్రీకాంత్, రణధీర్, రాజు, సంపత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

మంత్రి కొండా సురేఖ

హనుమకొండ, డిసెంబర్ 23 : అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో జీడబ్ల్యూఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి రెండు జిల్లాల కలెక్టర్లు, బల్దియా కమిషనర్‌తో కలసి సోమవారం హనుమకొండలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో సమీక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను అడిగి తెలుసుకున్నారు. డీఎఫ్ఓలు అనూజ్ అగర్వాల్, లావణ్య, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, భీమ్‌రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రాసలీలలు

కోడలితో అక్రమ సంబంధం పెట్టుకుని చంపుతానని బెదిరిస్తున్నట్లు మామ ఫిర్యాదు

వేలేరు, డిసెంబర్ 23 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ (కడియం శ్రీహరి అనుచరుడు) రాసలీలలు బయటకు వస్తున్నాయి. మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన లావుడ్యా రాజ్యనాయక్ తన కోడలు లావుడ్య శారదతో మాజీ సర్పంచ్ జోడుముంతల రమేశ్ అక్రమ సంబంధం పెట్టుకుని తమను చంపుతామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు చెప్పాడు. అతని నుంచి తమకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నాడు. మాజీ సర్పంచ్ రమేశ్‌పై వేలేరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాజ్యనాయక్ తెలిపాడు. ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా రాజ్యనాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 23 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బాలసముద్రం సబ్‌స్టేషన్ పరిధిలోని లైబ్రరీ ఫీడర్ న్యూ బస్టాండ్ ఏరియాల్లో ఉదయం 8 నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

క్వాడ్రంట్ ఐటీ కంపెనీలో రక్తదాన శిబిరం

మడికొండ, డిసెంబర్ 23 : మడికొండలోని క్వాడ్రంట్ ఐటీ కంపెనీలో వంశీరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరాన్ని కంచరకుంట్ల వంశీరెడ్డి తల్లిదండ్రులు మణిమాల, మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు. 110 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను, డిపో మేనేజర్ మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సభ్యులు పుల్నూరు వేణు, ఈవీ శ్రీనివాస్, బిల్లా రమణరెడ్డి, బద్దిరెడ్డి దామోదర్‌రెడ్డి, గంగాపురం వేణుమాధవ్, రావుల రాజకుమార్, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

ప్రేమించాలని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

మడికొండ, డిసెంబర్ 23 : ప్రేమించాలని వెంటపడి వేధిస్తున్న ఆటో డ్రైవర్‌పై మడికొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. మడికొండకు చెందిన ఓ యువతి కిట్స్ కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. ప్రతి రోజు మడికొండ చౌరస్తాలో బస్సు ఎక్కి కళాశాలకు వెళ్తుంటుంది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆకుల అఖిల్ వెంటపడి ప్రేమించాలని లేకుంటే చంపుతానని బెదిరింపులకు గురి చేస్తుండేవాడు. సోమవారం యువతి కళాశాలకు వెళ్తుండగా అడ్డుపడి ప్రేమించాలని బెదిరిస్తుండగా స్థానికులు రావడంతో పరారయ్యాడు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కాగా, గతంలో అఖిల్‌కు వివాహమై విడాకులయ్యాయి. తర్వాత మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి మోసం చేసినట్లు ఆయన చెప్పారు.

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

హసన్‌పర్తి, డిసెంబర్ 23 : మండలంలోని సూదన్‌పల్లిలో విద్యుదాఘాతంతో ఇంట్లో సామగ్రి దగ్ధం అయింది. ఆర్ఐ ప్రసాద్ కథనం ప్రకారం.. సూదన్‌పల్లికి చెందిన దేశిని రవి సోమవారం పనికి వెళ్లగా, అతడి భార్య ఊర్లోకి వెళ్లింది. మధ్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌లో ఇంట్లోని టీవి, కూలర్, దుస్తులు, గోడలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వాటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వేదిక గ్రీవెన్స్

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ

బల్దియా గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, డిసెంబర్ 23 : సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ వేదిక అని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కాలనీల్లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్లు, డ్రైనేజీలు సరిగ్గా లేవని బాధితులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ప్రతి రోజు వందల మంది వాకింగ్ చేసే ఏకశిల పార్కులో సమస్యలు తాండవిస్తున్నాయని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కమిషనర్‌కు వివరించారు. రెండేళ్లుగా పార్కులో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. వాకింగ్ ట్రాక్ వెంబడి చెట్లు ఎండిపోయి ఉన్నాయని, వాటిని తొలగించి కొత్తగా చెట్లు నాటాలన్నారు. 55వ డివిజన్ పరిధిలోని మధురానగర్ ప్రాంతంలోని 60 ఫీట్ల రోడ్డును ఆక్రమించి చేపట్టిన ఆక్రమ నిర్మాణాలను తొలగించాలని కాలనీ వాసులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కమిషనర్‌ను కోరారు. నాలుగున్నర సంవత్సరాలుగా నష్ట పరిహారం కోసం తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 41వ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు చీకటిమయంగా మారాయని కార్పొరేటర్ పోశాల పద్మ కమిషనర్‌కు వివరించారు. ఆర్య ఆస్పత్రి పక్కన ఉన్న ఖబరస్తాన్, విశ్వనాథ్ కాలనీలోని పోస్టాఫీస్ కాలనీ, రంగశాయిపేట, గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. 55వ డివిజన్ అలకానంద కాలనీలో కనీస వసతులు కల్పించాలని కాలనీవాసులు అర్జీ అందజేశారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలన్నారు. 52వ డివిజన్ బాపూజీ పాఠశాల వద్ద డ్రైనేజీని అక్రమించి అనేక నిర్మాణాలు చేపట్టారని, దీంతో కాలనీ ముంపునకు గురవుతోందని, అధికారులు స్పందించి అక్రమణలు తొలగించాలని విన్నవించారు. ఈ గ్రీవెన్స్‌లో 78 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 51, ఇంజినీరింగ్ విభాగం 15, ప్రజారోగ్య విభాగం 5, పన్నుల విభాగం 6, తాగునీటి సరఫరా ఒక వినతి వచ్చింది. గ్రీవెన్స్‌లో కమిషనర్‌తో పాటు ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్
(లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184 మొదటి స్పేవర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్: 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400 708. నమోదిత కార్యాలయం: "త్రిసూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన PHR029205075419లోని 1. కోడిపాక రాహుల్, 2. కోడిపాక సంధ్యా రాణి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి రూ. 31,13,626/- (ముప్పై ఒక్క లక్షల పదమూడు వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా "ఏది ఉంటే అది" మరియు అక్కడ ఎమున్నదో అది ప్రాతిపదికపై 04.02.2025న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 26,82,000/- (ఇరవై ఆరు లక్షల